సాక్షి 24|7
తూర్పుగోదావరి
బుధవారం 18-4-2018

## టీచర్స్ అసోషియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

బాలాజీచెరువు (కాకినాడసిటీ): జేఎన్‌టీయూకే టీచర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది. లైబ్రరీ సైన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీంద్రనాథ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అధ్యక్షులుగా డాక్టర్ ఏ కృష్ణమోహన్ ,ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. వీరితో పాటు జనరల్ సెక్రటరీగా డాక్టర్ జీవీఆర్ దీక్షితులు, జాయింట్ కార్యదర్శిగా డాక్టర్ కే రవీంద్ర, కోశాధికారిగా డాక్టర్ బీటీ కృష్ణ, అసోషియేట్ మహిళా ప్రతినిధిగా ఎ.రజనీ ఏన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది అభినందించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16+4
బుధవారం 18 ఏప్రిల్ 2018

## జేఎన్టీయూకే ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 17:** జేఎన్టీయూకే ప్రాంగణంలో మంగళవారం వర్సిటీ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. లైబ్రరీ సైన్సెస్, ఈడీసీ డైరెక్టర్ ప్రొఫెసర్ రవీంద్రనాథ్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ కృష్ణమోహన్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీగా డాక్టర్ దీక్షితులు, సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ రవీంద్ర, కోశాధికారిగా కృష్ణ, సంఘం మహిళా ప్రతినిధిగా రజనీ ఎన్నికయ్యారు. జేఎన్టీయూకే అధికారులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## పీహెచ్‌డీలుగా ఆమోదం

**జేఎన్టీయూకే, ఏప్రిల్ 17:** పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు ఎం.కాంతితిలక, జె. శివవరప్రసాద్ సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్లు వర్సిటీ పీఆర్వో సీహెచ్ సాయిబాబు తెలిపారు. కాంతితిలకకు ఆంగ్ల విభాగంలోను, శివవరప్రసాద్‌కు ఈఈఈ విభాగంలోను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డులు లభించాయన్నారు. కాంతితిలక ప్రస్తుతం రాజమహేంద్రవరంలోని గైట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఆంగ్ల విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాను, శివవరప్రసాద్ కృష్ణా జిల్లా మైలవరంలోని లక్కిరెడ్డిబాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గాను విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.